# కాత్యాయనీ! రమాపతి సోదరీ!

-భమిడిపాటి సోమయాజి

"నను గన్న తల్లి నా భాగ్యమా... కనకాంగీ రమాపతి సోదరీ! కరుణించవే కాత్యాయినీ!" అనే కీర్తన మంచి రసవత్తరంగా వినిపిస్తోంది లోపల్నుంచి! ఆ గాయకుని పేరు రమాపతి! శ్రోత కాత్యాయిని!

ఆరోజు ఆదివారం. కాత్యాయిని రమాపతి యింటికి వెళ్ళింది. రమాపతీ కాత్యాయిని భర్త ఈశ్వర్ ఒకే ఆఫీస్‌లో పనిచేస్తున్నారు. రమాపతి అంటే కాత్యాయినికి చాలా గౌరవం, అభిమానం కూడ! ఎందుకంటే రమాపతి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ మీద వచ్చినప్పుడు యిల్లు దొరికేవరకూ ఈశ్వర్ యింట్లోనే వుండి తర్వాత ఒక మంచి యిల్లు చూసుకుని తన భార్య రమని వైజాగ్ తీసుకొచ్చాడు. వైజాగ్ వచ్చిన కొత్తలో ఒకరోజు పొద్దున్నే "కాత్యాయిని అంటే రమాపతి సోదరి!నా పేరు రమాపతి! అందుకే మీరంటే నాకు ఒక సోదర ప్రేమ! కాత్యాయిని భర్త ఈశ్వరుడు! మీ ఆయన పేరు కూడా అదే కదా! అసలు పరిచయాలు కలగచ్చు కాని యింత యిదిగా పేర్లతో సహా కుదరవు కదూ చెల్లెమ్మా!" అన్నాడు రమాపతి.

"అన్నయ్యా! ఒక ముఖ్యమైన విషయం చెప్పడం మరిచారు. మీ పేరు రమాపతి, మా వదిన పేరు రమా" అంది కాత్యాయిని.

"లోపలికి వెలుతూనే, మంచి కీర్తన అన్నయ్య గారూ! మీరు యింత బాగా పాడతారని మా ఆయన చెప్పనేలేదు" అంది కాత్యాయిని.

"ఆ ఏదోలే చెల్లెమ్మా, ఏమిటి యీరోజు యీ అన్నయ్య మీద దయ కలిగింది"

"ఏం లేదు! మా వదిన యింట్లోనే వుందా?"

"పూజ గదిలో వుంది. ఆవిడ పూజ యింకా గంటసేపు పడుతుంది. ఏమిటి విషయం, ఏదైనా రహస్యమా?"

"ఏం లేదు! మా అన్నయ్య తన కూతురు పెళ్ళికి ఏభైవేలు సర్దమన్నాడు. పెళ్ళి దగ్గర పడుతోంది! ఈయన్ని పిఎఫ్ అడ్వాన్స్ చెయ్యమంటే, అదిగో యిదిగో అని తాత్సారం చేస్తున్నారు. అసలు ఈయనికి యీ సహాయం చెయ్యడం యిష్టంలేదేమో తెలీటంలేదు. అసలు ఆ పిఎఫ్‌లో డబ్బు ఏదైనా వాడేశారేమో తెలీదు. ఒక్కసారి ఆఫీస్‌లో మీరు కనుక్కుని ఆయన అకౌంట్‌లో ఎంత బ్యాలెన్స్ వుందో చెప్పండి అన్నయ్యా! మా ఆయనకి తెలీనివ్వద్దు, మరి నే వెళతా. ఆయన కూరలు తేవడానికి వెళ్ళారు ఆయన యింటికి. వచ్చేలోపులో యిల్లు చేరాలి" అని కాత్యాయిని వెళ్ళిపోయింది.

## సరదా కవితలు

క్రొత్త నేతలు
క్రొత్త చేతలు
ప్రజలకి మాత్రం
క్రొత్త పన్నుల వాతలు!
ఒక బోఫోర్స్ / ఒక తెహల్కా
ఒక హర్షద్ / ఒక పారీఖ్
పత్రికలకిది సెన్సేషన్
సామాన్యుల కిస్తారు నేరేషన్
భయంలేదులే మర్చిపోతుంది 'నేషన్'!
కట్టారుట 'డామ్'
ప్రారంభం రోజునే కూలిందట 'ధాం'
అందరూ అన్నారది 'స్కామ్'!
చర్చలలో దద్దరిల్లింది అసెంబ్లీ 'హోమ్'
తరువాత అంతా 'కామ్'
చంద్రన్న 'విజన్'
రాజన్న 'రివిజన్'
అభివృద్ధి సామాన్యుడికి 'ఇల్యూజన్'!
మంత్రిగారి అబ్బాయికి వచ్చాయి తక్కువ 'మార్కులు'
పేపరు దిద్దిన టీచరుకి వచ్చాయి 'రిమార్కులు'
ఎగవేశాడు 'టాక్స్'
కూడబెట్టాడు 'లాక్స్'
అయ్యాడు 'రిలాక్స్'
దేవుడిని కూడా చేశాడు పాపంలో 'మిక్స్'
ఆశ వేశ్యతో / మనసు విటుడు
రమిస్తే
వచ్చేది దుఃఖం 'ఎయిడ్స్'!

-ఎం. వీరేశ్వరరావు

"అసలు నా మీద అనుమానం వచ్చి ఈశ్వర్ పిఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోమని నన్ను అడుగుతోందా" అనుకున్నాడు రమాపతి.

కాసేపటికి ఈశ్వర్ వచ్చి "మా బావమరది పిల్ల పెళ్ళికి ఏభైవేలు సహాయం చెయ్యమని అడిగాడు. రోజూ మా ఆవిడ నన్ను తినేస్తోంది. పిఎఫ్ అడ్వాన్స్ చెయ్యమని. అందులో బ్యాలెన్స్ ఐదువేలే వుంది. అందులో డబ్బు ఎలా తగ్గిపోయిందో నీకు తెలుసు కదా రమాపతీ. ఓ పాతిక వేలు సర్దుబాటు చెయ్యి, మళ్ళీ యిచ్చేస్తా" అన్నాడు ఈశ్వర్.

"నా దగ్గర డబ్బేముంది ఈశ్వర్! అయినా ఎక్కడైనా ప్రయత్నం చేసి చూస్తాన్లే!" అన్నాడు అడిగిన వెంటనే. అసలు సహాయం చెయ్యలేనని చెబితే బాగుండదని.

రెండ్రోజులు పోయిన తర్వాత ఈశ్వర్ యింటికి ఫోన్‌చేసి బ్యాలెన్స్ అయిదువేలే వున్నట్లు కాత్యాయినికి చెప్పాడు.

కాత్యాయిని ఆఫీస్‌కి ఫోన్‌చేసి చెడామడా వాయించింది. "డబ్బు సర్దుబాటు చెయ్యలేకపోతే చెప్పొచ్చుకదా! అసలు ఆ పిఎఫ్‌లో డబ్బు ఏమైనట్టు? మీ వాళ్ళకేమైనా యిచ్చేశారా? లేకపోతే ఏ పిల్లైనా ఎత్తుకుపోయిందా?"

"ఫోన్ పెట్టెయి. నేను యింటికి వచ్చిన తర్వాత మాట్లాడదాం" అన్నాడు ఈశ్వర్.

అసలు ఆ పిఎఫ్ అకౌంట్‌లో డబ్బులేనట్లు కాత్యాయినికి ఎలా తెలిసిందో అని మథనపడ్డాడు. అసలీ రమాపతిని ట్రాన్స్‌ఫర్ మీద వచ్చిన కొత్తలో తన యింట్లో పెట్టుకోవడమే పెద్ద తప్పు అని తెలుసుకున్నాడు. ఏదో కాలేజీలో కలిసి చదువుకున్నాం కదా అని యింట్లో వుంచుకున్నందుకు బాగా శాస్తి చేశాడు. "అసలు వద్దు. నేనాడను మొర్రో అంటే పేకాటలో దింపాడు. అది కూడా పెద్ద స్టేక్స్ ఆడించాడు. ఈ కాత్యాయిని ఓ పిచ్చిది. డబ్బు పోయింది కదా ఎలాగైనా మానేద్దామని ప్రయత్నం చేస్తూంటే, "అన్నయ్యగారు ఫోన్ చేశారు. ఎందుకో వెంటనే వెళ్ళండీ" అంటూ యింట్లోంచి తరిమేది. వెళితే పేకాటలో కూర్చోపెట్టి డబ్బు లాగేసేవాడు రమాపతి. తను వెళ్ళనంటే కారణం చెప్పాలి కదా కాత్యాయినికి. పేకాట ఆడానంటే "అసలెందుకు ఆడారు, ఎన్ని డబ్బులు పోయాయి" అని నిలదీస్తుందన్న భయంతో ఎప్పటికప్పుడు కాత్యాయిని చెప్పడం, తను వెళ్ళడం జరిగేది. ఇలా ఆర్నెల్లయ్యేసరికి ఓ నలభై వేలు

## ఏదర్థం?

సంసారపు అక్కరలకు
సంపాదన చేయకున్న
మనిషి సుఖానికేదర్థం?
బాధ్యతల హోరుల్లో
ఉపకారం చేయకున్న
జీవితాకేదర్థం?
సౌకుమార్యపు పసిమొగ్గలు
మసిబారి మాగిపోతె
వికాసానికేదర్థం?
అనురాగం శృతితప్పి
ప్రేమబంధం బరువెక్కినపుడు
బ్రహ్మైనా తలవంచే
రక్తబంధానికేదర్థం?

## మట్టి పరిమళం

గర్భవతైన మేఘం
గర్జిస్తూ పురిటినొప్పులు
అనుభవిస్తూ వర్షం
ప్రసవించగానే
భూమిని తాకిన చినుకు
మట్టికి వరమిచ్చి
తియ్యనైన పరిమళాన్ని
బహుమతిగా ఇచ్చినపుడు
పీల్చిన శ్వాస నుండి
మెదడు వరకు వీచే
తృప్తి, గుండె హాయికి
మనసు తేలిపోయే క్షణంలో
నా ఊహల రెక్కలతో పయనమై
నే పల్లె వాకిట నిలుస్తాను
నా బాల్యం బాలశిక్షై
నా కనుల ముందు నిలుస్తుంది

-సిరిసిల్ల గఫూర్ శిక్షక్

## అందంగా అవినీతి

మనిషిప్పుడు కాలమహిమకి చిక్కుకుని
బహువర్ణాశ్రితుడుగా మారిపోతున్నాడు
కొందరు ప్రజల శిరస్సుల మీంచి నడిచివెళ్ళే
నాయక వర్గంలో తలలు ఎగురవేస్తుంటే
ఇంకొందరు పాలనా యంత్రాంగంలోని
పాలను ఆస్వాదిస్తున్న అధికారగణం
ఎవరైనా సరే, ప్రజావాహిని ముందు సామాన్యులేగ!
కాని, వాళ్ళ అడుగుల క్రింద పడ్డ పాదముద్రలలో
సొంత లాభం వజ్రపు తునకలవుతున్నాయి
వాళ్ళ దినచర్య మల్లెపూవై పరిమళించడానికి
చుట్టూ విరిసిన పూలు తేజాన్ని కోల్పోతున్నాయి
మనసు రెమ్మలపై వాలిన
కోరికల చిలకల కోసం
తన ఉనికికి ఆలంబనై నిలిచిన
నేల తల్లినే తొలిచేస్తున్నారు
అన్య హృదయాల మీద నిప్పుల వాన కురిపించి
ఆశయాల వనాల్ని భగభగ మండిస్తున్నారు
సొంత పనుల కొలనులో విహరించడానికి
ప్రజాధనం అందమైన పడవలుగా మారుతోంది
వీళ్ళ శిరస్సులపై ప్రజలు నమ్మకం కిరీటాన్ని
అలంకరిస్తే,
వాళ్ళ ఆశల తలల మీద వామన పాదాన్ని ఉంచు
తున్నారు
కండలు కరిగించి రాళ్ళు కొట్టేది వాళ్ళు
కన్నీళ్ళను పట్టి మధువులా సేవించేది వీళ్ళు
ఇదెక్కడి న్యాయమని నిలదీసేదెవరు?
ఎవరైనా తలెత్తి ప్రశ్నల శరాల్ని సంధిస్తే
తిరుగుబాటు ముద్రను గుండెలకతికిస్తారు
ఓ ప్రజలారా! పతనమవుతున్న విలువల వైపు
చూపు శూలాల్ని విసరండి
అవినీతిని ప్రశ్నించడం జన్మహక్కని
శిరమెత్తి గర్జించండి.

**-యస్. ఆర్. పృథ్వి**

పోయింది.

పైగా యీ రమాపతిగాడు తక్కువవాడేమీ కాదు. అక్కచెల్లెళ్ళు లేరంటూ పండగలకి పిలిచి కాత్యాయినికి చీరలు పసుపు కుంకుమలు తన భార్యచేత పెట్టించే వాడు. కాత్యాయిని ఓ వెర్రిబాగుల్ది. "రమాపతిలోనే ఒక అన్నయ్యను చూసుకుంటున్నానని తన సొంత అన్నయ్యలు చూడకపోయినా భగవంతుడు రమాపతిలో ఒక మంచి అన్నయ్యను చూపించాడని" పొంగి పోయేది.

పాపం ఈశ్వర్‌కి బుర్ర వేడెక్కిపోయింది. ఇంటికెళితే ఏం గొడవవుతుందోనని ఆరోజు రాత్రి అసలింటికే వెళ్ళలేదు. కాత్యాయిని రమాపతి యింటికి, పొద్దున్నే వెళ్లి ఈశ్వర్ రాత్రి యింటికి రాలేదని చెప్పి బాధపడింది.

"చూద్దాం, ఏం కంగారు పడవద్దని" చెప్పి, కాత్యాయినిని యింటికి పంపేసి, తను ఒక నెల సెలవుపెట్టి, ఊరు వదిలి వెళ్లిపోయాడు కాత్యాయిని సోదరుడు రమాపతి.

❖ ❖ ❖

జరిగినదంతా ఈశ్వర్, కాత్యాయినికి చెప్పాడు.

"సరే బాధపడకండి. మీరు వెళ్ళనంటే, నాకు అసలు కారణం తెలియక, రమాపతి దగ్గరకి పంపించాను. నాకేం తెలుసు అతను యిలా చేస్తాడని! ఆ చీరలు అవీ నాకు యిచ్చిన కారణం, అతను ఎప్పుడు మిమ్మల్ని రమ్మంటే, అప్పుడు అతనితో పంపడానికన్నమాట. సొంత అన్నదమ్ములే పసుపు కుంకుమ పెట్టని యీ రోజుల్లో, ఎవరో సంబంధం లేనివాడు పెడితే కూడా, నాకు అనుమానం రాలేదు. ఇదేనండీ కర్మ అంటే! డబ్బు పోయే సమయం వస్తే కరి మింగిన వెలగపండులా పోతుంది. ఏది ఏమైనా ఓసారి అతన్ని నిలదీస్తాను. శాస్త్రీయ సంగీతం పాడుతూంటే, అతని గాత్రశుద్ధి చూసి మైమరచి పోయాను" అంది కాత్యాయిని.

"వాడు గాత్రం పాడుతాడు గాని, పేకాటలో డబ్బు పోయినవాళ్ళు గాత్రం పెడితే ఒప్పుకోడు"

ఆ మర్నాడు రమాపతి యింటికి వెడితే, అతను ఓ నెల సెలవుపెట్టి, ఊరెళ్ళాడని తెలిసింది కాత్యా యినికి.

"అయ్యయ్యో జేబులో డబ్బులు పోయెనే..." అన్న సినిమా పాట గుర్తొచ్చింది కాత్యాయినికి. ■